ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -297 పేజీలు - 08 వెల - 06/- గురువారం 30 జనవరి 2025

# కుంభమేళాలో తొక్కిసలాట




- త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట
- 100 మందికి పైగా గాయాలు
- మోనీ అమావాస్య సందర్భంగా
- 10 కోట్ల మంది భక్తుల రాక
- రద్దీ కారణంగా బారికేడ్ల విరగడంతో ప్రమాదం
- స్పందించిన ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్
- త్రివేణి సంగమ ఘాట్ లో స్నానాలు నిషేధం
- ఇతర ఘాటలకు భక్తుల మళ్లింపు
- ఇప్పటికే 8 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రధాని, రాష్ట్రపతి ఘటనపై దిగ్భ్రాంతి
- ప్రయోగ రాజ్ కు రైళ్లు, బస్సు సర్వీస్ లు రద్దు



## 20 చేరిన మరణాలు
### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు

ప్రయోగరాజ్ జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :- -ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా లో అపశృతి చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20మంది భక్తులు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని మూడో అమృత స్నానం కోసం పెద్ద సంఖ్యలో ప్రయాగ్రాజ్ కు భక్తులు తరలిరావడంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో సెక్టార్-2లోని భక్తుల తాకిడికి బారికేడ్లు విరిగి భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 20 మంది మృతిచెందగా .. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన సిబ్బంది.. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే త్రివేణి సంగమం ఘాట్ ను మూసివేశారు. ఈ ఘాట్ కు భక్తులు రావద్దని, ఇతర ఘాట్ లలో పుణ్య స్నానాలు ఆచరించాలని మైకులలో ప్రచారం చేశారు.

మిగతా 2లో



## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ...

- ఇస్రో వందో ప్రయోగం జీఎస్ఎల్వీ-ఎస్15విజయవంతం..
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2లో

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు

తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు



2లో

## ఆ భూమిని 2001లోనే కొనుగోలు చేశాం : మాజీ మంత్రి పెద్దిరెడ్డి



- అటవీభూమిని ఆక్రమించుకున్నట్టు పెద్దిరెడ్డిపై ఆరోపణలు
- ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాస్తోందంటూ పెద్దిరెడ్డి ఫైర్
- కిరణ్ కుమార్ హయాంలో సర్వే కూడా చేశారని వెల్లడి
- రోడ్డుకు అనుమతులు కూడా తెచ్చుకున్నామని స్పష్టీకరణ
- చంద్రబాబు తానా అంటే పవన్ తందానా అంటున్నాడని విమర్శలు
- రాష్ట్ర ప్రజలు ఇది గమనించాలని విజ్ఞప్తి

చిత్తూరు జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :-
చిత్తూరు జిల్లా మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో 75 ఎకరాల అటవీ భూములను ఆక్రమించుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై మాజీ మంత్రి, వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని స్పష్టం చేశారు. ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాస్తోందని మండిపడ్డారు. ఆ భూమిని తాము 2001లోనే కొనుగోలు చేశామని వెల్లడించారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు ప్రజలకు బాగా తెలుసని... చంద్రబాబు ఎల్లో మీడియా సాయంతో తమ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని పెద్దిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగతాది 2లో...

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

వాట్సాప్ గ్రూప్ ద్వారా అందుబాటులోకి పౌరసేవలు

ప్రభుత్వ సమాచారం ప్రజల వినతులకు అవకాశం
అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు




అమరావతి,జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :-
దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. గురువారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.మిగతాది 2లో...



2లో

## జగన్ క్వాష్ పిటిషన్ పై విచారణ వాయిదా

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో మంత్రి నారాయణపై ఒక పత్రికలో వార్తలు

తన పరువుకు భంగం కలిగేలా ఉన్నాయంటూ పరువునష్టం దావా వేసిన నారాయణ

క్వాష్ పిటిషన్ ను విచారించిన ఏపీ హైకోర్టు

## పెద్దిరెడ్డి కుటుంబం అటవీభూముల ఆక్రమణ... సమగ్ర నివేదిక కోరిన పవన్ కల్యాణ్

- మంగళంపేట అటవీప్రాంతంలో భారీ ఎస్టేట్
- ఎస్టేట్ కు వెళ్లేందుకు అడవిలో రోడ్డు
- పెద్దిరెడ్డి కుటుంబంపై భూ అవకతవకల ఆరోపణలు
- తీవ్రంగా పరిగణిస్తున్న ఏపీ సర్కారు
- అటవీశాఖ మంత్రిగా రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్



చిత్తూరుజనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :-
చిత్తూరు జిల్లా మంగళంపేట అటవీ ప్రాంతంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం భారీ ఆక్రమణలకు పాల్పడినట్టు, ఒక ఎస్టేట్... అందులో లగ్జరీ గెస్ట్ హౌస్ నిర్మించుకుని...



## నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యం

రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్

సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ):
క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది.మిగతాది 2లో...

# మహా కుంభమేళాలో తొక్కిసలాట

(మొదటి పేజి తరువాయి)

ఇది ఇలా ఉంటే . ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో సంగం ఒడ్డున జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగం, అఖారా మార్గ్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉందని తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఎక్కడ ఉన్నా అక్కడే స్నానం చేయొచ్చని, ప్రత్యేకంగా త్రివేణి సంగమం వద్దకే రావాల్సిన అవసరం లేదని సీఎం యోగి తెలిపారు.

## ఏకంగా 8 కోటి పుణ్య స్నానాలు..

మీడియాతో మాట్లాడిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మహాకుంభం మేళాలో నిన్న ఒక్కరోజే 5.5 కోట్ల మంది పవిత్ర స్నానం చేశారని వెల్లడించారు అలాగే మోనీ అమవాస్య సందర్భంగా సుమారు 10 కోట్ల మంది భక్తులు రానుండటంతో రద్దీ వల్ల సంగం వద్ద ఒత్తిడి పెరిగిందని చెప్పారు. పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, భక్తుల భద్రత కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బుధవారం ఉదయం అఖారా మార్గ్‌లోని బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన భక్తుల కారణంగా తొక్కిసలాట జరిగిందని సీఎం యోగి వివరించారు. ఈ ఘటనలో కొందరు భక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. స్థానిక పరిపాలనా



అధికారులు భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారని చెప్పారు. ఇక నేటి ఉదయానికే వివిధ ఘాట్ లలో సుమారు ఎనిమిది కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారన్నారు.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాటతో అఖాడా పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానాలు ఆచరించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పరిషత్ అధ్యక్షుడు రవింద్ర పూరి వెల్లడించారు. వసంత పంచమి రోజున స్నానానికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాగసాధువులు, అఖడాలు తమ తమ గుడారాలలోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ఈ సంఘటన జరిగినందుకు మేము బాధపడుతున్నాము. వేలాది మంది భక్తులు మా వెంట ఉన్నారు%Ñ% ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు స్నానంలో అఖాడా పరిషత్ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. ప్రజలకు నా విజ్ఞప్తి, ఈ రోజు కాకుండా వసంత పంచమి రోజు స్నానానికి రావాలి" అని పూరి చెప్పారు.

## రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, ఈ ఘటన కలచివేసిందని, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళా లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాఅని ట్విట్ చేశారు.

## నిర్వహణ లోపంతోనే తొక్కిసలాట -రాహుల్ గాంధీ

ఈ ఘటన పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందజేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. నిర్వహణ లోపలే దీనికి కారణమని రాహుల్ గాంధీ, ఖర్గే వ్యాఖ్యానించారు. అమృత్ స్నాన్ చేయడానికి దేశం నలుమూలల నుంచి కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. సామాన్య భక్తుల కంటే వీఐపీల సేవలో అధికారులు తరించారని విమర్శించారు. మహా కుంభమేళా ముగియడానికి ఇంకా చాలా సమయం ఉందని, అమృత్ స్నాన ఘడియలు, తేదీలు ఇంకా ఉన్నాయని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. వీఐపీ కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాలని, సామాన్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షతగాత్రులకు వీలైనంత సహాయం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ప్రత్యక రైళ్లు.. బస్సులు రద్దు

మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళా లో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట తో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారుల నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.

పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాటు భక్తులు వస్తున్న వాహనాలు, బస్సులను ప్రయాగ్జ్ సరిహద్దుల్లో 24 గంటల పాటు నిలిపివేశామన్నారు జిల్లా మేజిస్ట్రేట్ దినేష్ చంద్ర పేర్కొన్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇప్పటికే పది కోట్ల మంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తుండడంతో 24 గంటల పాటు ఇతరులను అనుమతించట్లేదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇతర ప్రాంతాల నుంచి ప్రయాగ్ కు వస్తున్న రైలు సర్వీస్ లను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు అయితే ప్రయోగలో రద్దీ దృష్ట్యా దీన్ దయాళ్ స్టేషన్ లోనే నిలిపివేస్తున్నామన్నారు.. ఇక్కడ పరిస్థితి చక్కబడిన తర్వాతే రైళ్లను ప్రయోగకు నడుపుతామన్నారు.. ఇక తిరుగు ప్రయాణం కోసం ప్రయాగ్రాజ్ నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా దాదాపు 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశామన్నారు. రైల్వేస్టేషన్లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు.

# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి

అమరావతి,జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :-

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎస్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

# ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

అమరావతి,జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :-

ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

# జగన్ క్వాష్ పిటిషన్ పై విచారణ వాయిదా

అమరావతి,జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :-

తనపై నమోదైన పరువునష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ వైసీపీ అధినేత జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. జగన్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మంత్రి నారాయణ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టును కోరారు. జగన్ తరపు న్యాయవాది, మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలు వినిపిస్తూ వరుసగా విచారణకు సమయం అడుగుతున్నారని... పిటిషన్ పై రెగ్యులర్ విచారణ జరపాలని కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది.పరువునష్టం కేసు వివరాల్లోకి వెళితే... అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్పుల వెనుక అప్పటి మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ పాత్ర ఉందంటూ ఒక పత్రికలో కథనాలు వచ్చాయి. సదరు పత్రిక కథనాలతో తన పరువుకు భంగం వాటిల్లిందని విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో నారాయణ దావా వేశారు. దీనిపై ఆ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు హాజరు కావాలంటూ జగన్ కు కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన కోర్టుకు హాజరు కాలేదు. ఆ తర్వాత కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## పెద్దిరెడ్డి అటవీభూముల ఆక్రమణ... సమగ్ర నివేదిక కోరిన పవన్ కల్యాణ్

**(మొదటి పేజి తరువాయి)**ఎస్టేట్ కు వెళ్లేందుకు అటవీ ప్రాంతంలో రోడ్డు వేసుకున్నారని సమాచారం వెలువడడం తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. అటవీ భూముల ఆక్రమణ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముందు, వీలైనంత త్వరగా ప్రాథమిక నివేదిక అందించాలని పీసీసీఎఫ్ ను ఆదేశించారు. అటవీభూములు ఆక్రమించిన వారిపై చట్టపరంగా ముందుకెళ్లాలని నిర్దేశించారు. అటవీ భూములు ఏ మేరకు ఆక్రమించారు? అక్కడున్న అడవులను ఏ విధంగా ధ్వంసం చేశారు? అనే అంశాలపై విచారణ చేపట్టాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పుంగనూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న అటవీ భూముల వివరాలు, వాటి రికార్డులను పరిశీలించాలని, ఏ మేరకు ఆక్రమణకు గురయ్యాయో నిగ్గు తేల్చాలని తన ఆదేశాల్లో పేర్కొన్నారు. అటవీ భూముల రికార్డులు ఎక్కడైనా తారుమారు చేశారా? ఒకవేళ రికార్డులు తారుమారు చేస్తే అందుకు బాధ్యులెవరు? తద్వారా లబ్ధి పొందింది ఎవరు? అనే అంశాలను నివేదికలో పొందుపరచాలని తెలిపారు.

# ఆ భూమిని 2001లోనే కొనుగోలు చేశాం

(మొదటి పేజి తరువాయి)

కాగా, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో రెవెన్యూ అధికారులు ఆ భూమిని సర్వే చేశారని వెల్లడించారు. దీనికి సంబంధించి గతంలో ఫారెస్ట్ గెజిట్ కూడా విడుదలైందని, ఇది పబ్లిక్ డొమైన్ లోనే ఉంటుందని, ఎవరైనా చూసుకోవచ్చని అన్నారు. ఇక రోడ్డు విషయానికి వస్తే... గతంలో అది బండ్లు పోయేందుకు వీలుగా ఉందని, అయితే దాన్ని పక్కా రోడ్డుగా మార్చేందుకు తాము దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. ఆ రోడ్డు వేస్తే ఇతర రైతులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందన్న ఉద్దేశంతో అటవీశాఖ నుంచి అనుమతులు తెచ్చుకున్నామని పెద్దిరెడ్డి వివరించారు. తారు రోడ్డు వేసుకోవచ్చని 2022లో అనుమతి వచ్చిందని వెల్లడించారు. కానీ, మీడియాలోని ఓ వర్గం దీన్ని కూడా అభూతకల్పనలతో రాసిందని ఆరోపించారు. ఒక అబద్ధాన్ని 10 సార్లు, 20 సార్లు చంద్రబాబు ఏవిధంగా అయితే చెబుతారో, ఈ పచ్చ పత్రికలు, పచ్చ మీడియా కూడా అదే విధంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. గతంలోనూ ఇలాగే వ్యక్తిత్వ హననానికి పాల్పడితే వారిపై చర్యలు తీసుకున్నామని, చిత్తూరు కోర్టులో ఒక మీడియా సంస్థపై రూ.50 కోట్లకు... ఈనాడు, ఈటీవీపై ఒక రూ.50 కోట్లకు పరువునష్టం దావా వేశామని వివరించారు. ఇప్పుడు భూ ఆక్రమణలు అంటూ తప్పుడు కథనాలు రాసిన మీడియా సంస్థలపై కూడా పరువునష్టం దావా వేస్తామని పెద్దిరెడ్డి హెచ్చరించారు. "కేవలం 23 ఎకరాల భూమి 75 ఎకరాలు ఎలా అయ్యింది అని వార్తలు రాశారు. అధునాతన గెస్ట్ హౌస్ కట్టారని వార్తలు రాశారు. 2001 లోనే అక్కడ పని చేసే వారికోసం మేము గెస్ట్ హౌస్ కట్టాం. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీకి చెందిన వెంకటరమణ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆరోజు ఫారెస్ట్, రెవెన్యూ జాయింట్ సర్వే నిర్వహించి ఎలాంటి ఆక్రమణ లేదు అని తేల్చి చెప్పింది. ఆ తర్వాత చంద్రబాబు సీఎం అయ్యాక మళ్ళీ ఫిర్యాదు చేస్తే అప్పుడు కూడా ఎలాంటి ఆక్రమణలు చేయలేదని గుర్తించారు. కోర్టులో పిటిషన్ వేసినా కూడా కోర్టు ఆ పిటిషన్ ను తోసిపుచ్చింది. 1968లో ఇచిన ఫారెస్ట్ గెజిట్ లో కూడా ఆ 76 ఎకరాలు వారికి సంబంధం లేదు అని తేల్చారు. దారి కూడా ఇవ్వాలని రైట్ ఆఫ్ వే కూడా కల్పించారు

చంద్రబాబు తానా అంటే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తందానా అంటాడు. ఇక్కడేదో జరిగిపోయింది... మొత్తం దోచేశాడు... దీనిపై ఎంక్వైరీ వేస్తాం... తగిన చర్యలు తీసుకుంటాం అని చెప్పాడు. ఇదే పెద్దమనిషి ఎన్నికల సమయంలో నాపై తీవ్ర ఆరోపణలు చేశాడు. పెద్దిరెడ్డి ఇసుకలో రూ.40 వేల కోట్లు దోపిడీ చేశాడు అని చెప్పాడు. నేను ఒక్క రూపాయి అయినా దోచుకుని ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇదే పెద్దమనిషి నేను ఎర్రచందనం స్మగ్లింగ్ లో కూడా ఉన్నానని ఆరోపణలు చేశాడు. ఆ స్మగ్లింగ్ చేసిన ఎర్రచందనం అంతా నేపాల్ లో పట్టుబడింది... మేం అధికారంలోకి వస్తే విచారణ చేపడతాం అని చెప్పాడు ఇదే పవన్ కల్యాణ్ గారు. మరి నువ్వు ఫారెస్ట్ మంత్రివి అయ్యావు... ఉప ముఖ్యమంత్రివి అయ్యావు... మరి నేపాల్ కు ఎర్రచందనం స్మగ్లింగ్ చేసి ఉంటే నువ్వు ఎందుకు చర్యలు తీసుకోలేదని అడుగుతున్నాను.

ఏమీ లేకుండానే... వ్యక్తిత్వ హననానికి పాల్పడే విధంగా ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వంలోని పెద్దలు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రజలందరూ దీన్ని గమనించాలి" అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

## నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

(మొదటి పేజి తరువాయి)

వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెర్గి÷డ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు . భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. . మీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.






# ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయొద్దు

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు




నగరంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో వ్యర్థాలను వేయొద్దని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రజలను కోరారు. బుధవారం కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల బజార్ వెనుక ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అక్కడ అనేక వ్యర్థాలు ఉండటంతో, వెంటనే వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం అన్న క్యాంటీన్‌ను సందర్శించి, ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. అదేవిధంగా ధర్మపేట, పాత ఎస్బిఐ బ్యాంకు కూడలి, కోట్ల కూడలి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ వేస్తే, పరిసరాల ప్రజలు రోగాల బారిన పడతారని, కావున తప్పనిసరిగా వ్యర్థాలను నగరపాలక వాహనాలకే ఇవ్వాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు మునిస్వామి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పి ఫైబర్ నెట్ చైర్మన్ జీ.వి రెడ్డిని కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు ప్రతినిధి జనవరి 29(రిపబ్లిక్ న్యూస్)
ఏ.పి ఫైబర్ నెట్ చైర్మన్ జీ.వి రెడ్డిని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.. విజయవాడలో ని జీ.వి రెడ్డి నివాసంలో ఆయనను కలిసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జీ.వి రెడ్డి తో భేటి అయిన ఎం.పి నాగరాజు జిల్లాలో ఫైబర్ నెట్ కి సంబంధించిన పలు అంశాల పై చర్చించారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగానికి తనిఖీ






కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగంలో ఉండే లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ మరియు ఓటి థియేటర్స్, జనరేటర్, తదితర విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులకు తనిఖీ చేసినట్లు తెలిపారు. క్యాన్సర్ విభాగంలో డేకేర్ కీమోథెరపీ ఐపీ పేషెంట్లకు చేస్తున్నట్లు తెలిపారు.క్యాన్సర్ విభాగంలో ఈ రోజు అల్ట్రా సౌండ్ మెషిన్ ను ఇన్స్టాలేషన్ ప్రాసెస్ పూర్తి చేసినట్లు తెలిపారు.లిక్విడ్ ఆక్సిజన్ మరియు ఆక్సిజన్ పైప్ లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.క్యాన్సర్ విభాగంలో క్లీనింగ్ పనులు పూర్తయినట్లు తెలిపారు.క్యాన్సర్ విభాగంలో ఉన్న జనరేటర్ పనులు జరుగుతున్నాయని అన్నారు. అధునాతనమైన యంత్రాలతో త్వరలో క్యాన్సర్ పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి %జూ=మీ%, డా.వెంకటేశ్వరరావు, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా.%జూ=ఖ%.ప్రకాష్, %జూ=మీ%, డా.హేమనలిని, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలి




కర్నూలు ప్రతినిధి జనవరి 29(రిపబ్లిక్ న్యూస్)
కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లిం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవాజ్ కమిటీగా మేము భావిస్తా ఉన్నాము. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీలపై అనేక రూపాలలో దాడులు కొనసాగిస్తుంది అందులో భాగంగా పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరిస్తూ 40 ప్రతిపాదనలను ప్రవేశపెట్టింది. ఈ చట్ట సవరణ చాలా దుర్మార్గమైనది. దేశవ్యాప్తంగా తొమ్మిది లక్షల 40 వేల ఎకరాల భూములు కలిగిన మూడవ అతిపెద్ద సంస్థ మన వక్ఫ్ బోర్డ్ ఉన్నది. ముస్లిం మైనార్టీల భాష, సాంస్కృతిక, ఆర్థిక ,విద్య ,ఉపాధి, సామాజిక, అభివృద్ధి భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ధార్మిక కార్యక్రమాల కోసం దూర దృష్టితో ,మన పూర్వీకులు తమ ఆస్తులను భూములను వక్ఫ్ చేసినారు .ఈ భూములను రక్షించి మైనార్టీలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో వక్ఫ్ బోర్డు చేయబడింది. ఏ ఉద్దేశంతో ఈ బోర్డు ఉందో ఆ ఉద్దేశాన్ని నిర్వర్తించడంలో ప్రభుత్వాలు ఉద్దేశాపూర్వకంగానే విస్మరించాయి. వక్ఫ్ఆస్తులను కాపాడవలసిన వారే అక్రమాలకు, కబ్జాలకు పాల్పడుతున్నారు. బిల్లు సవరణ పేరుతో అన్యమతస్తులను వక్ఫ్ బోర్డు లో పెట్టడం వల్ల వక్ఫ్ లక్ష్యాలను తూట్లు పోడవడమే అవుతుంది .కేంద్ర ప్రభుత్వానికి ముస్లింలు అభివృద్ధి పట్ల గాని వక్ఫ్ ఆస్తుల రక్షణ పట్ల గాని చిత్తశుద్ధి లేదు. ఉండి ఉంటే రంగనాథ మిశ్రా సిఫారసులను, సచార్ కమిటీ నివేదికలను తెప్పించుకొని ముస్లింల అభివృద్ధికై చేసిన సూచనలు ఎందుకు అమలు చేయడం లేదు చెప్పాలి వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లిం మైనార్టీలకు వక్ఫ్ ఆస్తులపై ఎలాంటి హక్కులు లేకుండా చేస్తుంది దర్గాలు, మసీదులు ,పీర్ల సావడి తదితర వాటిపై వారసులకు నిర్వహణ కమిటీలకు ఎలాంటి హక్కులు లేకుండా నుండి ఆస్తులను లాగేసుకోవడం కోసం చేస్తున్న చట్టం తప్ప మరొకటి కాదు ఈ బిల్లు పార్లమెంట్లో జాయింట్ యాక్షన్ పార్లమెంటరీ జె పి సి ఇవ్వబడింది తమ ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వక్ఫ్ చట్ట సవరణ పై ఒత్తిడి తీసుకొని వచ్చి వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని తమరి ద్వారా విన్నవించుకొనుచున్నాము ఆవాజ్ నగర కమిటీ, కర్నూలు.

# పర్యావరణ మరియు నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం





కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు బుధవారం కర్నూలు జిల్లా ప్యానెల్ న్యాయవాదులకు, ప్యారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ భవనంలో పర్యావరణ మరియు నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందిరిపై ఉందని పర్యావరణాన్ని రక్షించుకుంటే ముందు తరాలకు మంచి జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని తెలిపారు, నీటి వనరుల పరిరక్షణ పైనా, నీటి కాలుష్యం నివారణ గురించి వివరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది కర్నూల్ నగరంలో వున్న చేత్తను సకాలంలో సేకరిస్తూ నగరాన్ని పర్యావరణ హితంగా వుంచుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏం. శ్రీనివస రావు , కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి. కిశోర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.మనోహర, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణ రెడ్డి, ప్యానెల్ న్యాయవాదులు, యువ న్యాయ వాదులు, ప్యారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్)**
లోక కల్యాణం కోసం బుధవారం, సంకట హరచవితిరోజులు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఉదయం సాక్షిగణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ, పలుపలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు. చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# కరెంటు బిల్లు మోతతో చుక్కలు చూపిస్తున్న స్మార్ట్ మీటర్లు - సి పి ఎం




**కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 45వ వార్డు అజీముద్దీన్ నగర్ లో నివాసం ఉంటున్న జెయండి ,ఉస్మాన్ భాష ఇంటికి పాత మీటర్ ఉన్నప్పుడు నెలకు 3380 రూపాయలు వచ్చిన బిల్లు స్మార్ట్ మీటర్ బిగించడంతో 30758 రూపాయలు రావడం చాలా దారుణమని సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అన్నారు ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచం ప్రజల పైన కరెంటు చార్జీల భారం వెయ్యమని చెప్పిన మాట తప్పారని అన్నారు ప్రజల అనుమతి తీసుకోకుండా బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని వెంటనే స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని డిమాండ్ చేశారు స్మార్ట్ మీటర్లు బిగించిన ఇళ్లకు ఈనెల కరెంటు బిల్లులు చూస్తే చుక్కలు కనపడుతున్నాయని అన్నారు భారీగా వచ్చిన కరెంటు బిల్లు తగ్గించాలని ఎస్సీ కలిసి విన్నవించుకున్న ఫలితం లేదని అన్నారు. ప్రజలపై భారీగా వేస్తున్న కరెంటు చార్జీల భారాన్ని ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# ట్రాఫిక్ నియమాలు, గుడ్ సమారిటన్ లా పై విద్యార్థులకు అవగాహన




నంద్యాల క్రైం, జనవరి 29, (రిప్లబిక్ న్యూస్): రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా బుధవారం అవగాహన అవగాహన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధానంగా విద్యార్థులకు రహదారి భద్రతా చర్యలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన గురించి అవగాహన కల్పించడానికి నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా డిటిఓ ఐశ్వర్య రెడ్డి, ఎంవిఐ శ్రీకాంత్, ఏఆర్ అదనపు ఎస్పీ చంద్రబాబు, ట్రాఫిక్ సిఐ బి.మల్లికార్జున గుప్తా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండడం వంటి అంశాలపై ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యత గల పౌరుడిగా చేయవలసిన విధులు గురించి అదనంగా, “గుడ్ సమారిటన్ లా” గురించి అవగాహన కల్పించి, ప్రమాద స్థలంలో ఉన్నవారు బాధితులను సహాయపడేందుకు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. ఆర్.ఈ.పి.ఎల్ ప్రతినిధి మదన్ మోహన్ నేషనల్ హైవేలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే టోల్ ప్లాజా అధికారుల విధులు, బాధ్యతల గురించి వివరణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో పద్మావతి నగర్ ఆర్చ్ వరకు సామాజిక బాధ్యతను బలోపేతం చేయడం కొరకు, రహదారి భద్రత కోసం ర్యాలీ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు, అధికారులు సురక్షిత డ్రైవింగ్‌ను ప్రోత్సహించే నినాదాలు చేశారు. చివరగా, పద్మావతి నగర్ ఆర్చ్ రోడ్డులో మానవ హారముగా ఏర్పరిచి, రహదారి భద్రతను ప్రోత్సహించడంలో ఐక్యతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం నంద్యాల వద్ద వున్న చాపిరేవుల టోల్ ప్లాజా, ఆర్.ఈ.పి.ఎల్ సహకారంతో నిర్వహించబడింది. ఇందులో రామకృష్ణ రెడ్డి డిగ్రీ కాలేజ్, నేషనల్ జూనియర్, డిగ్రీ కాలేజ్, న్యూక్లియస్ జూనియర్ కాలేజ్ నంద్యాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.

## అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎక్స్ ఫర్ట్ ఏజెన్సీ ని రద్దు చేయాలి.సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ్ డిమాండ్

కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో భద్రత కోసం ఏర్పాటు చేసుకున్న అక్రమంగా తొలగించిన సెక్యూరిటీ గార్డ్స్ ను వెంటనే విధుల్లోనికి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ క్యాజువాలిటీ ముందు ధర్నా చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, విజయరామాంజనేయులు, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి మైముద్, ఆటో నగర ఉపాధ్యక్షులు కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మెడికల్ కాలేజ్, కంటివైద్యశాల, నర్సింగ్ కాలేజీలలో భద్రతకోసం అగ్రిమెంట్ దక్కించుకొని పని చేయిస్తున్న ఎక్స్ ఫర్ట్ ఏజెన్సీ వారు ప్రారంభం నుండి కొంతమంది అవినీతి సూపర్వైజర్ల ద్వారా సెక్యూరిటీ ఉద్యోగ రిక్రూట్మెంట్ పేరున లక్షల రూపాయల వసూలు చేసుకొని మొదటి నుండి అవినీతికి, అక్రమాలకు పాల్పడుతుందని తెలిపారు, సెక్యూరిటీ కార్మికులకు సరైన జీతం, ఈఎస్ఐ,పిఎఫ్ లు సక్రమంగా ఇవ్వనందున చైతన్యంతో అడిగిన కార్మికులను మోసం చేయడమే కాకుండా అక్రమంగా కార్మికులను చిన్నచిన్న కారణాలను సాకుగా చూపి డ్యూటీ నుండి తొలగిస్తున్నారని తెలిపారు,తొలగించిన వారి స్థానంలో డబ్బులు తీసుకుని మరీ కొత్త వారిని రిక్రూట్మెంట్ చేసుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు,ఎక్స్ ఫర్ట్ ఏజెన్సీ యాజమాన్యం వారు అవకాశవాద సూపర్వైజర్ల వలన కార్మికుల పైన వేధింపులకు పాల్పడుతున్నారని డ్యూటీ నుండి అక్రమంగా




సెక్యూరిటీ గార్డ్స్ ను తొలగించి రోడ్డున వేశారని తెలిపారు,ఈ విషయాన్ని ఏజెన్సీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన,హాస్పిటల్ అధికారుల దృష్టికి, కలెక్టర్ గారికి, రాష్ట్ర మంత్రి దృష్టికి తిసుకెళ్లిన కార్మికులకు న్యాయం జరగలేదని గుర్తు చేశారు, అధికారులు, మంత్రులు కార్మికులకు న్యాయం చేయాలని జోక్యం చేసుకొని చెప్పిన ఏజెన్సీ లెక్క చేయడం లేదంటే ఏం అర్థం చేసుకోవాలని బాధ వ్యక్తం చేశారు, ఆరు నెలలకు ఒకసారి ఇవ్వవలసిన VDA ఇవ్వకుండా సెక్యూరిటీ గార్డ్స్ మోసం చేస్తున్నారని తెలిపారు, కార్మికులతో సక్రమంగా డ్యూటీ చేయించాల్సిన ఏజెన్సీ ఎస్ఓ గారు చట్టా విరుద్ధంగా వ్యవహరిస్తున్న హాస్పిటల్ పేరుకు అధికారుల పేరుకు మచ్చ తీస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకుని మోస పూరితమైన ఏజెన్సీని రద్దుచేయాలని డిమాండ్ చేశారు, అకారణంగా తొలగించిన బాల తిమ్మయ్య ,నరసప్ప,సురేష్, మహేష్,మద్దిలేటి,సురేష్, చంద్రబాబు,గణేష్, యోగేశ్వర్‌ను వెంటనే డ్యూటీ ఇప్పించి అవినీతి, అక్రమాలకు పాల్పడిన so,సూపర్వైజర్ లను తొలగించి, ఎక్స్పుర్ట్ ఏజెన్సీని రద్దు చేయాలని లేని పక్షాన కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది .ఈ కార్యక్రమంలోసిఐటియు,కార్మికులు పాల్గొన్నారు.

## కుంభమేళా ఘటన పై ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి



కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్) ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా లో తొక్కిసలాట చోటు చేసుకొని భక్తులు మృతి చెందడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. ప్రపంచంలో నే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకైన కుంభమేళా లో విషాదం చోటు చేసుకోవడం బాధాకరమన్నారు.. తొక్కిసలాటలో మృతి చెందిన భక్తులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్న ఎం.పి, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## సైబర్ నేరాల పై ప్రజలు అప్రమంతంగా ఉండాలి

### హెచ్ఆర్పిసిఐ నేషనల్ ఛైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి.



కొలిమిగుండ్ల –:ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్:) సైబర్ నేరాలపై ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్పిసిఐ సంస్థ నేషనల్ ఛైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి అన్నారు అనంతరం ఆయన కొలిమిగుండ్ల హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్పిసిఐ సంస్థ ప్రాంతీయ కార్యాలయం నందు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు మధ్యకాలంలో సోషల్ మీడియాలో ప్రైవేట్ యాప్స్ ద్వారా ఎటువంటి ఉపాధి లేని నేరగాళ్లు ప్రజలను డబ్బులు ఆశలు చూపిస్తూ ప్రజల సెల్ కు మెసేజ్లు పంపిస్తూ ఓటిపిలు ద్వారా ప్రజల ఖాతాల్లో ఉన్న డబ్బులను మోసపూరితంగా కాజేస్తున్నారని బ్యాంకు నుండి గాని ఫోన్ చేస్తున్నామని ఓటిపి చెప్పండి అంటూ ఎవరైనా అడిగితే ఓటిపిని చెప్పకూడదని వారితో చాకచక్యంగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ చేస్తున్నామని కేసులులి పెడుతున్నామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే మీరు పోలీస్ స్టేషన్ కు మేము వస్తామని చకచక్యంగా తెలియజేయాలని ప్రజలను మోసం చేస్తూ ఆన్లైన్ గేమ్స్ యాప్స్ ద్వారా నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు అదేవిధంగా సైబర్ నేరాల ఊబిలో ప్రజలు పడకుండా సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి వారిలి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు అదేవిధంగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్పిసిఐ సంస్థ బృందాల ద్వారా త్వరలోనే సైబర్ నేరాలపైలిప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారుద .

## రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ ను సన్మానించిన సాంబశివుడు



కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్) రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ విజయవాడలో ఈరోజు జరిగిన రాష్ట్రస్థాయి ఓబిసి డిపార్ట్మెంట్ జిల్లా మరియు అసెంబ్లీ నియోజకవర్గాల చైర్మన్ ల సమావేశము జరిగినది. ఈ సమావేశమునకు కర్నూలు జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ డివి సాంబశివుడు కర్నూలు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల ఓబిసి చైర్మన్లతో హాజరయి రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ సొంటి నాగరాజు శాలువాతో సత్కరించి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ ఎంతో ఉత్సాహంతో అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీని ఐక్యతతో ముందుకు తీసుకు వెళుతున్నాడని మురళీకృష్ణ గారి నాయకత్వంలో కర్నూలు జిల్లాలో ఓబీసీ డిపార్ట్మెంటును బలోపేతం చేస్తానని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా, రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చేయడమే మా ఉద్దేశమని హామీ తెలియజేశారు. రాష్ట్రం నందలి అన్ని జిల్లాల మరియు అసెంబ్లీ నియోజకవర్గాల ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్లు హాజరయ్యారు.

## సూపర్ సిక్స్ ను అమలు చేయలేక చంద్రబాబు నాయుడు చేస్తున్న నటన కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలిసిందే

### .ఎస్ వి మోహన్ రెడ్డి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు.



కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్) ఈరోజు మాజీ ఎమ్మెల్యే మరియు కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి స్థానిక ఎస్ వి కాంప్లెక్స్ లో వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అని ప్రజలను భ్రమల్లోకి తీసుకెళ్లి ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని పథకాల అమలు చేయలేమని చెబుతూ ఒక బ్రహ్మాండమైన నటుడిని మించి నటన చేస్తున్నాడని ఈ నటనకు తప్పనిసరిగా ఆస్కార్ అవార్డు ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. రైతులకు నిరుద్యోగులకు చదువుకునే పిల్లలకు అందరికీ సాధ్యం కానీ అమలుకు నోచుకుని వాగ్దానాలు చేసి నేడు రాష్ట్ర ఆర్థిక స్థితి సరిగ్గా లేదని నాటకాలు ఆడుతున్నారని దీన్ని విజ్ఞులైన ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే చంద్రబాబు నాయుడు ప్రజాగ్రహం అంటే ఏమిటో తెలుస్తుంది అని తెలిపారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి 12 లక్షల కోట్ల అప్పు ఉందని కేంద్రానికి తెలిపారని, అదేవిధంగా పవన్ కళ్యాణ్ గారు ఆంధ్రప్రదేశ్ త్వరలోనే శ్రీలంకలా మారుతుందని తప్పుడు ప్రకటన చేసి తన చేతకానితనాన్ని నిరూపించుకున్నారని మండి పడ్డారు జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దాదాపు 15 వేల కోట్ల మూలధన వ్యయం చేసారు అని కూటమి ప్రభుత్వం ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని కూడా అమలు చేయకుండా కేవలం 13 వేల కోట్లు మూలధన న వ్యయం చేశారని తీవ్రంగా తప్పు పట్టారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి భవిష్యత్తును నాశనం చేసిన ఆయుష్మాన్ నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థి కి న్యాయం చేయాలి-డిఎంహెచ్ఓ కి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ వినతి



కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్() కర్నూల్ నగరంలోని ఆయుష్మాన్ నర్సింగ్ కళాశాలలో ప్రభుత్వము అలర్ట్ చేసిన కన్వీనర్ కోటాలో తాజుద్దీన్ చదువుతున్నారు తాజుద్దీన్ కి ప్రభుత్వం నుండి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వచ్చిన వెంటనే మొత్తం చెల్లిస్తానని ఇప్పటికే 70 వేల రూపాయలు కళాశాలకు చెల్లిస్తానని చెప్పినప్పటికీ మొత్తం కట్టాలి లేదంటే పరీక్షకు అనుమతించమని చెప్పి రెండవ సంవత్సరం పరీక్షలకు అనుమతించకుండా విద్యార్థి జీవితాన్ని నాశనం చేశారు. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా రాఘవేంద్ర నగేష్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ హుస్సేన్ భాష కలిసి డిఎంహెచ్ఓ కి వినతి పత్రం అందించారు.రెండవ సంవత్సరం పరీక్షలకు అనుమతించకుండా అతని విద్య అర్హతలకు సంబంధించిన భవిష్యత్తును నాశనం చేసిన ఆయుష్మాన్ నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకొని విద్యార్థి తాజుద్దీన్ నీ వెంటనే రోజు క్లాసులకు అనుమతించాలని, రెండో సంవత్సరం పరీక్షలను కూడా నిర్వహించాలని వినతి. అలాగే నగరంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ అనుమతి లేకుండా షిఫ్టింగ్ చేసుకున్న నర్సింగ్ కళాశాలల పైన, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్దేశించిన ఫీజులకంటే అధికంగా వసూలు చేస్తున్న నర్సింగ్ కళాశాలల పైన, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అబుబక్కర్ అర్యన్ మల్లేష్ కాజా తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు చర్యలేవి ?

**-దోమల బెడదతో పశువులు ప్రాణాలు కోల్పోతున్నాయని బాధితుడి ఆవేదన**

**- చనిపోయిన పసుపుతో గ్రామ సచివాలయం ఎదుట నిరసన తెలిపిన బాధితుడు**

బండి ఆత్మకూరు, జనవరి 29 ,( రిపబ్లిక్ న్యూస్): ,- గ్రామాల్లో దోమల బెడద అధికంగా ఉందని వాటి నివారణ కోసం అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని సంత జూటూరు గ్రామానికి చెందిన ఒక యువకుడు నిరసన చేపట్టారు. గ్రామానికి చెందిన వెలగల శ్రీనివాసులు అనే యువకుడు దోమల బెడదతో తమ పశువు ఒకటి మృత్యువాత పడిందని స్థానిక గ్రామ సచివాలయం ఎదుట చనిపోయిన పశువుతో బుధవారం నిరసన చేపట్టారు. గ్రామాల్లో దోమల బెడద అధికంగా ఉన్నప్పటికీ అధికారులు వాటి నివారణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. దోమల బెడదతో ప్రజలతో పాటు పశువులు కూడా ఎంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. రోజురోజుకు దోమల బెడద తీవ్రతరం కావడంతో పశువులకు విపరీతమైన దోమలు కుట్టడం వల్ల రక్తస్రావంతో చిన్న దూడల ఆరోగ్యం క్షీణించి మృత్యుడికి చేరుకుంటున్నాయని పాడి రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో దోమల నివారణ కోసం తాము తాత్కాలికంగా పొగ పెట్టడం, పశువుల



దోమల నివారణకు చర్యలు చేపట్టాలని వేడుకుంటున్న బాధితులు శ్రీనివాసులు

షెడ్డుకు దోమతెరలు ఏర్పాటు చేయడం వంటి అనేక రకాల ప్రయత్నాలు చేసిన దోమలను నివారించలేకపోతున్నామని మరి కొందరు పాడి రైతులు తెలిపారు. కానీ ఇంతలా గ్రామాల్లో దోమల బెడద తీవ్రతరం అయినప్పటికీ స్థానిక పంచాయతీ అధికారులు కానీ, మండల అధికారులు కానీ వాటి నివారణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందనీ వారు అన్నారు. ఈ క్రమంలోనే తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామ సచివాలయం ఎదుట చనిపోయిన పశువుతో నిరసన చేపట్టాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని శ్రీనివాసులు తెలిపారు. కాగా మండలంలోని పెద్దదేవలాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం మరో దూడపిల్ల విపరీతమైన దోమలు పుట్టడంతో ఆరోగ్యం మృత్యువాత పడిందని బాధితులు తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో దోమల నివారణ కోసం చర్యలు చేపట్టాల్సిన అధికారులు మాకేం సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కనీసం జిల్లా ఉన్నతాధికారులయినా స్పందించి దోమల నివారణ కోసం చర్యలు చేపట్టేలా ఇక్కడి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్య శిబిరం

## డిటిసి ఎస్ శాంత కుమారి,

కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు నగరం లోని జిల్లా గ్రంథాలయంలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల కె రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, ఆధ్వర్యంలో బుధవారం జిల్లా గ్రంథాలయంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని మదర్ తెరిసా ఇంటిగ్రేట్ నేషనల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ మరియు మైండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ సహకారంతో మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి, మదర్ తెరిసా సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ ఎల్ దౌమని, మెడికవర్ ఆసుపత్రి, శాంతి రామ్ కంటి ఆసుపత్రి, రోజా స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్, వారిచే ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీపీ షుగర్ ఈ సి జి కంటి చెవి మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి మాట్లాడుతూ, జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవర్లు తమ యొక్క ఆరోగ్య స్థితి గతులను దృష్టిలో ఉంచుకొని బీబీ షుగర్ కంటి పరీక్షలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరిస్థితులు చక్కగా ఉండడం వల్ల వారితో ప్రయాణిస్తున్నటువంటి వాహనంలోని ప్రయాణికుల రక్షణ చక్కగా చూసుకుంటూ వాహనం నడపాలని తెలిపారు. గోల్డెన్ అవర్ అంటే ప్రమాదం జరిగినప్పుడు ఒక గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారని అన్నారు వాహనం ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స చేసి వారిని త్వరితగతిన వైద్యశాలకు తీసుకోని పోవడం వల్ల ప్రాణాలు రక్షించడానికి అవకాశం ఎక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు, ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా క్షతగాత్రులను సరైన సమయంలో వైద్యశాలకు తీసుకెళ్లడం వల్ల మీపై ఎలాంటి కేసులు కేసులు పెట్టడం జరగదని మరియు కోర్టుకు పిలవడం ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వం గుడ్ సమ్మర్టన్ యాక్ట్ కింద తగిన విధంగా గౌరవించడం మరియు ఐదువేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో భరత్ చవాన్, మాట్లాడుతూ డ్రైవర్లు వైద్య పరీక్షలు తప్పనిసరి విధి ఆరు నెలలకు కండిషన్ బట్టి ఆరోగ్యపరీక్షలు చేసుకోవాలని కంటి పరీక్షలు బీపీ షుగర్ తప్పనిసరిగా పరీక్షించుకోవాలి, అలాగే తెల్లవారుజామున రెండు గంటల నుంచి ఫేస్ వాష్ అండ్ మూ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొఖం కడుక్కొని ప్రయాణం చేయడం వల్ల నిద్ర మత్తు వదిలి రోడ్డు మీద జాగ్రత్తగా నడపడానికి వీలవుతుందని తెలిపారు. అలాగే మంచి అలవాట్లు కలిగి ఉండాలని అన్నారు, వాహనం నడిపేటప్పుడు, సెల్ఫోన్లో మాట్లాడడం వాహనం నడుపుతూ వేరే ఆలోచనలో ఉండకూడదని తెలియజేశారు. కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్, లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు ముఖ్యంగా వాహనాదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర కుమార్, నాగరాజ నాయక్, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్ గణేష్ బాబు, డాక్టర్ జైన్, డాక్టర్ అబ్దుల్ రహీం, డాక్టర్ అహ్మద్, డాక్టర్ కౌసర్, మరియు హాస్పటల్ సిబ్బంది, మరియు లారీ యూనియన్ నాయకులు మరియు ఆటో నాయకులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.







# వాసవీ కన్యకా పరమేశ్వరి మాత అత్మార్పణ దినోత్సవాన్ని విజయవంతం చేయండి - సోమిశెట్టి

కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్) రాష్ట్రంలోని ఆర్యవైశ్య సోదరులంతా ఈ నెల తేది 31.01.2025న పెనుగొండ అమ్మవారికి పట్టు వస్త్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర మంత్రివర్యులు టీ.జీ.భరత్ సమర్పించనున్నారు. ఈ కార్యక్రమమునకు రాష్ట్రంలోని ఆర్యవైశ్య సోదరులంతా పాల్గొని విజయవంతం చేయాలని కుడా చైర్మన్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.



ఈ సంధర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆర్యవైశ్యుల చిన్నచూపు ఉండేదని, ఓహో వైశ్యులా ? అంటూ అవహేళనగా మాట్లాడేవారని, వారి హయాంలో వైశ్య సోదరులను తన్నడం, హింసించడం, హత్యాచారాలకు పాల్పడడం పరిపాటిగా జరిగాయని, అయితే దీనిపై వైసిపిలో ఆనాడు ఉన్నటువంటి వైశ్య సోదరులు కూడా ప్రేక్షక పాత్ర వహించారు తప్ప, ప్రశ్నించిన పాపాన పోలేదని, ఇలాంటి పరిస్తితిలలో వైశ్య సోదరులందరిని ఐక్యం చేసి మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో వైశ్య సమావేశం ఏర్పాటు చేయగా చంద్రబాబునాయుడు పాల్గొనారని, తాను అధికారంలోకి వస్తే వైశ్య సోదరులకు అన్యాయం జరగకుండా చూస్తానని హామి ఇచ్చారని, ఆ హామి మేరకు వైశ్యులంతా తెలుగుదేశంపార్టీకి మద్దతుగా పని చేశారని తెలియజేశారు. ఇచ్చిన హామి మేరకు చంద్రబాబునాయుడు వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారని, వారి వ్యాపార లావాదేవిలకు రక్షణగా నిలిచారని అందుకే వారు వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారు ఆత్మార్పణ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడమే కాక అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నందున ఆర్యవైశ్య సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కర్నూల్ లో మెగా బ్రదర్స్ మాతృమూర్తి జన్మదిన వేడుకలు



కర్నూలు ప్రతినిధి జనవరి 29 రిపబ్లిక్ న్యూస్: అమ్మ ప్రేమకు సాటి ఎవరూ లేరు అని కర్నూల్ సిటీ మెగా ఫ్యాన్స్ నాయకులు మౌలాలి పేర్కొన్నారు. నేడు కర్నూల్ లో "మెగా బ్రదర్స్ మాతృమూర్తి కొణిదెల అంజనాదేవి" పుట్టినరోజు సందర్భంగా కర్నూల్ లో 50 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీం సభ్యులు నాగరాజు ఎంపీ చంద్రమౌళి మధు పరశురాం సాయి వెంకట్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది

### ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించింది రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

నంద్యాల, జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్):- రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలంపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి



తోడ్పాటును అందించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందంటే క్రీడల పట్ల ఎంత ప్రాధాన్యత నిస్తుందో అర్థం చేసుకోవాలని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా స్పోర్ట్స్ సంఘాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడలకు చాలా ప్రాముఖ్యత ఉందని క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతంగా పెట్టుకోవడమే కాకుండా వాటి వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సంపాదించవచ్చని తెలిపారు . నంద్యాలలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు అలాగే క్రీడలకు ఆడేవారికి ఎటువంటి సమస్య వచ్చిన మంత్రి ఫరూక్ గారికి తెలియజేసి వాటి



సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యా రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 18 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 65 మంది అభ్యర్దులు ఎంపిక.





కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్): పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ఘ్రాఘ్రా% రెండవ బెటాలియన్ లో 18 వ రోజు దేహాదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ గారు దగ్గరుండి పర్యవేక్షించారు. కోర్టు కు అభ్యర్ధన చేసుకుని అర్హత సాధించిన రాష్ట్రంలోని పలు జిల్లాల వచ్చిన హెూంగార్డు అభ్యర్దులకు దేహాదారుడ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 209 మంది పురుష , మహిళా హెూంగార్డు అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 82 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 30 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 64 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 18 వ రోజు 65 మంది అభ్యర్దులు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ గారితో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.

# మహానందీశ్వర అన్న ప్రసాద పథకానికి శాశ్వతంగా కూరగాయలు అందిస్తాం

### - ముందుకొచ్చిన పలువురు దాతలు - మహానందిలో పూజలు నిర్వహించిన దాతలు



మహానంది, జనవరి 29, (రిపబ్లిక్ న్యూస్): మహానందిలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి కూరగాయలను ఉచితంగా అందించేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన మేకల జంగారెడ్డి ముందుకు వచ్చినట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు . ఆయన మాట్లాడుతూ దాత గత రెండు నెలల నుంచి కూరగాయలు పంపుతున్నారని, శాశ్వతంగా కూరగాయలను ఇస్తామని తెలిపారన్నారు. హైదరాబాద్ నుంచి కూరగాయలను మహానంది చేర్చేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన వారణాసి రామ్మోహన్ రావు, బాలగంగాధర బస్సు సర్వీస్ వారు సహకరిస్తున్నట్లు వివరించారు. స్వామి అమ్మవారి దర్శనార్థం వచ్చిన ఆయనకు స్వామి అమ్మవారి చిత్రపటం అందించడంతో పాటు వేదపండితుల ఆశీర్వచనం చేసి



సన్మానించారు. కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర్ అవధాని, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఎర్ర చెరువు చైర్మన్ నాగ లక్ష్మమ్మ ఆకస్మిక మృతి

బండి ఆత్మకూరు, జనవరి 29, (రిపబ్లిక్ న్యూస్):- మండల పరిధిలోని పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన ఎర్ర చెరువు చైర్మన్ ఆరేలి కొట్టం నాగ లక్ష్మమ్మ 60 ఆకస్మికంగా మృతి చెందింది. ఇంటి వద్ద ఉన్న ఆమెకు బుధవారం మధ్యాహ్నం ఉన్నట్టుండి ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో హాస్పటల్కి తరలించే లోపే ఆమె అపస్మారక స్థితికి చేరుకొని అక్కడికి అక్కడే ప్రాణాలు వదిలినట్టు వారు తెలిపారు. కాగా మృతురాలీని ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి నాయకులు ఎర్ర చెరువు చైర్మన్ గా ప్రతిపాదించడంతో గ్రామస్తులు ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే పదవి బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఆమె మృతి చెందడం పట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.



ఎర్ర చెరువు చైర్మన్ నాగలక్ష్మమ్మ (ఫైల్ ఫోటో)

# మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది

## వక్ఫ్ ఆస్తులను సత్ప్రయోజనాల కోసం వినియోగించాలి

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మైనారిటీ అఫైర్స్ ఎం.ఎ.షరీఫ్







కర్నూలు, ప్రతినిధి జనవరి 29 : (రిపబ్లిక్ న్యూస్) మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మైనారిటీ అఫైర్స్ ఎం.ఎ.షరీఫ్ పేర్కొన్నారు..బుధవారం స్థానిక సంతోష్ నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎపి.మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ తో కలసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మైనారిటీ అఫైర్స్ పరిశీలించారు..ఈ సందర్భంగా విద్యార్థులతో సంభాషించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించడం జరిగిందని, వాటితో పోలిస్తే సంతోష్ నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల లో చక్కని వసతి సదుపాయం, గ్రౌండ్, క్లాస్ రూమ్స్ ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు..సంతోష్ నగర్ లోని బుడ్డా బుడ్డి మసీదుకు (వక్ఫ్ ఆస్తి) సంబంధించి దాతలు దానం ఆరు ఎకరాల భూమిలో నిర్మించిన మైనార్టీ పాఠశాల ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని అన్నారు. వక్ఫ్ భూములను ఇలాగే సత్ప్రయోజనాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

విద్యతోనే మనిషి నాగరికతతో పాటు సంపూర్ణమైన జీవితం గడపగలుగుతారన్నారు. విద్యార్థులు పేదరికాన్ని శిక్షగా భావించకుండా విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా కృషి చేయాలన్నారు.. రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్.అంబేద్కర్ కూడా పేదరికం నుండే ఉన్నత స్థాయికి రావడం జరిగిందన్నారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తుంటారని, కలలను సాకారం చేసేలా విద్యార్థులు కృషి చేస్తూ పోటీతత్వంతో మంచి మార్కులు సాధించాలన్నారు. పదవ తరగతి పునాది కాబట్టి మంచి మార్కులు సాధించేలా బాగా చదవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.. చూడాలన్నారు. ముస్లిమ్స్ మాత్రమే కాకుండా అందరూ ఉర్దూ భాషను నేర్చుకోవడం వల్ల అదనపు అర్హత పరిగణించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంతోష్ నగర్ పాఠశాల ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ తదితర వసతులను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.. పంచలింగాల ఎపి.మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు..

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ సంతోష్ నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రౌండ్, ఇతర వసతులు చాలా వరకు బాగున్నాయని, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ ల నిర్మాణానికి ఎస్టిమేట్లు తయారుచేసి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. పాఠశాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు..సంతోష్ నగర్ పాఠశాలలో చాలా సంవత్సరాల నుండి వంద శాతం ఉత్తీర్ణత ఉందని, మార్కులు కూడా చాలా బాగా వచ్చాయన్నారు..అదే విధంగా ఈ ఏడాది కూడా పదవ తరగతి విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు.. ధనవంతులకు ఆస్తి డబ్బు, పొలాల్లో ఉంటుందని, పేదరికంలో ఉన్న తల్లిదండ్రుల పిల్లలకు ఆస్తి కేవలం చదువు మాత్రమే అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. చదువు ఒక ఆయుధం లాంటిదని, బాగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకున్నట్లైతే కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని, పది మంది పేద విద్యార్థులకు సాయం చేసే స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ఉత్తేజితులను చేశారు..పంచలింగాల గ్రామంలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకి సంబంధించి దిన్నెదేవరపాడులో నిర్మిస్తున్న భవన నిర్మాణం బేస్మెంట్ స్థాయి వరకు వచ్చి ఆగిపోయిందని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఇందుకు సంబంధించిన వివరాలతో డిఓ లేఖను తయారు చేయాలని కలెక్టర్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో సిసి టీవీ కెమెరాల ఏర్పాటుకి ఎస్టిమేట్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్పీ మహబూబ్ బాషా, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో బాధితులకు చేయూత

## - ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**బండి ఆత్మక రీరు, జనవరి 29,( రిపబ్లిక్ న్యూస్):-** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొంతమేర చేయూతనిస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని సుమారు 50 మందికి రూ 45 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మండలంలోనికడమల కాల్వ గ్రామనికి చెందిన వేల్పనూరు చిన్నగఫూర్ 50వేల 600, కర్నాటి సత్యనారాయణమ్మ రూ 3,75 లక్షల చెక్కులను ఎమ్మెల్యే స్థానిక టిడిపి నాయకులు తెలుగు గంగ వాటర్ యూజర్ అసోసియేషన్ చైర్మెన్ సుబ్బ లక్ష్మయ్య, మధన భూపాల్, పాపన్న, కర్నాటి రామ కృష్ణలతో కలిసి బాధితులకు అందజేశారు. కాగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న బాధితులను గమనించిన స్థానిక తెదేపా నాయకులు వారి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సహృదయంతో సంబంధిత బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంతమేర ఆర్థిక సాయం అందజేయించడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు.

# లక్షల డప్పులు.. వేలాది గొంతుక విజయవంతం చేయాలి

బండి ఆత్మకూరు, జనవరి 29, (రిపబ్లిక్ న్యూస్):- పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో తలపెట్టిన లక్షల డప్పులు, వేలాది గొంతులు కార్యక్రమానికి విజయ వంతం చేయాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బండి ఆత్మకూరు మండలంలో డప్పులు కొట్టుకుంటూ ర్యాలీ చేశారు. స్థానిక ఎస్సీ కాలనీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టడం జరిగింది.ప్రతి మాదిగ బిడ్డ, మాదిగ ఉపకులాల, బిడ్డలు, ప్రతి ఒక్కరు డప్పు సంకనేసుకుని హైదరాబాదుకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలకు మోసం చేస్తే, సీఎం రేవంత్ రెడ్డికి చావు డప్పు మోగిస్తామని,వర్గీకరణ చేస్తే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటే సంతోషంగా సంబరాలు చేస్తామని.




**డప్పులతో ర్యాలీ చేస్తున్న యంఆర్పిఎస్ నాయకులు**

ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకటసుబ్బన్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి భాష పోగుల దర్గయ్య మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడే కొంతమంది స్వార్థపరులైన మాల సోదరులు సుప్రీంకోర్టు తీర్పును కూడా గౌరవించలేని మా మాల సోదరులు, ఇప్పటికైనా గ్రహించి 58 కులాలకు అన్యాయం చేయకుండా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాదం నాగ శేషులు, జిల్లా నాయకులు ఇటిక్యాల శివకుమార్, జాలి దశరథుడు,వరదరాజు, అడ్డాకుల చిట్టెన్న, రేపు నాగన్న, ఎంఎస్పీ మండల అధికార ప్రతినిధి అడ్డాకుల సుబ్బరాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పాలుట్ల సురేష్,తప్పట కళాకారుడు జాలే గోపాల్, మద్దయ్య, విద్యార్థి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది యాజమాన్యం బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలి.



వెలుగోడు జనవరి 29 రిపబ్లిక్ న్యూస్ కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలు లో ఏర్పాటు చేయాలని రాయలసీమ సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు తాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాయలసీమ సాధన కమిటీ సభ్యులు ముక్క మల్ల భాస్కర్ రెడ్డి ,నసురుల్లా ఖాన్, రామచంద్ర రెడ్డి లు మాట్లాడుతూ 2023 జనవరి 23వ తేదీ రాయలసీమ ధర్మ దీక్ష నిర్వహించడం జరిగిందని, ఆ దీక్షకు రాయలసీమ రైతాంగం, మేధావులు మద్దతు తెలుపడం జరిగింది అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ అత్యంత ప్రాధాన్యత ఉందని, విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం ప్రాజెక్ట్ నీటిని సముద్రం పాలు కాకుండా ఆపాలన్నారు.కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయడంతో పాటు, శ్రీశైలం ప్రాజెక్టు నీటి నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు .ఈ కార్యక్రమంలో రహిమాన్ ఖాన్, రామకృష్ణారెడ్డి ,పట్నం రాముడు, నారాయణ, ఎస్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలు.. గతంలో జరిగిన పనుల పరిశీలన



బండి ఆత్మకూరు, జనవరి 29, (రిపబ్లిక్ న్యూస్):- గత వైసిపి ప్రభుత్వ హయాంలో మండల వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో జరిగిన ఉపాధి పనులను పలు శాఖల అధికారులు పరిశీలించారు. బుధవారం మండలంలోనిపెద్దదేవళాపురము, భోజనం, పరమటూరు, సంత జుటూరు, నారాయణపురం, చిన్న దేవళాపురము, బండిఆత్మకూరు, కాకనూరు, పార్నపల్లి, ఎర్రగుంట్ల,ఏ.కోడూరు తదితర గ్రామ పంచాయితీల్లోనీ జగనన్న హౌసింగ్ కాలనీ పనులకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ డిఈ అయాజ్,ఏఈ రాముడు, స్థానిక పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, సోషల్ ఆడిట్ డిఆర్పి మణికంఠలు వారి సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. కాగా గతంలో జరిగిన పనులపై ప్రస్తుతం పరిశీలించడం పట్ల గ్రామాల్లో చర్చనీయాంశమైంది. ఈ తనిఖీల్లో వారి వెంట ఏపీవో వసుధ, ఈసీ వరదరాజులు,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి పథకం

## - ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి







మహానంది, జనవరి 29, ( రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎం సహాయ నిధి పథకం వరం లాంటిది అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మహానంది మండలంలోని మసీదుపురం, మహానంది, బుక్కాపురం, తిమ్మాపురం గ్రామాలకు చెందిన వారికి బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 50 మందికి రూ. 45 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆర్థిక సహాయం మంజూరైన వారికి చెక్కులను పంపిణీ చేశామన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి సీఎం చంద్రబాబు నాయుడు అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్ ఛార్జ్ నరాల మౌళీశ్వర్ రెడ్డి, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు రామచంద్రుడు, లక్ష్మీ నారాయణ గౌడ్, వెంకట రంగయ్య, బుక్కాపురం మారెడ్డి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత

## - ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఉత్తమ సాధనం







మహానంది, జనవరి 29, (రిపబ్లిక్ న్యూస్) క్రీడలు విద్యార్థులకు శారీరక సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, మానసిక దృఢత్వాన్ని, సమయానుసారం నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచుతాయని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కరుణ సాగర్ తెలిపారు. మహానంది వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ప్రారంభించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ వీర జయలక్ష్మి, మహానంది ఎస్పై రామ్మోహన్ రెడ్డి, ఆంగ్రో పాలిటెక్నిక్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీల్లో సవాళ్లు, ఒప్పందాలు ఉంటాయన్నారు. విజయం, ఓటమి రెండు అంశాలు జీవితానికి ఎంతో విలువైన పాఠాలను నేర్పిస్తాయని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం అని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఒత్తిడికి గురయ్యేవారు తరచూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు. శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు ఆరోగ్యం ఎదుగుదల కోసం ఆటలు శారీరక వ్యాయామంగా పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో నంద్యాల ఏడిఆర్ డాక్టర్ జాన్సన్, ఫిజికల్ డైరెక్టర్ రవికాంత్ రెడ్డి, ఓ ఎస్ ఏ డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకు

## హీరోయిన్‌గా శ్రీలీల..?



బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహర్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహర్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది : తాప్సీ

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.

# వేగంగా డ్యాన్స్ చేయడం ఆపేయండి..

## మహేశ్, ప్రభాస్, చరణ్, అల్లు అర్జున్ లకు షారుఖ్ ఖాన్ విజ్ఞప్తి



సౌత్ ఇండియా సినీ స్టార్లు మహేశ్‌బాబు, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, యశ్, రజనీకాంత్, విజయ్ తదితరులకు బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కీలక సూచన చేశారు. వారందరూ తన స్నేహితులేనని పేర్కొన్న ఆయన.. వారు వేగంగా డ్యాన్స్ చేయడం ఆపాలని, ఎందుకంటే ఈ విషయంలో వారిని ఫాలో కావడం కష్టమని చెబుతూ నవ్వులు పూయించారు. దుబాయ్ వేదికగా జరిగిన 'గ్లోబల్ విలేజ్' కార్యక్రమానికి హాజరైన షారుఖ్ ఖాన్ వేదికపై డ్యాన్స్ చేసి ఉర్రూతలూగించారు. అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభాస్ ప్రస్తుతం 'కింగ్' సినిమాలో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ కీలక పాత్రలో కనిపించనుంది. కాగా, షారుఖ్, నయనతార, విజయ్ సేతుపతి, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన 'జవాన్' సినిమా రూ. 1000 కోట్లకుపైగా వసూలు చేసింది.





# అకీరాతో సినిమాకు 'పంజా' డైరెక్టర్‌ఆసక్తి



అవకాశం వస్తే తప్పకుండా పవన్ కల్యాణ్ తనయుడు అకీరాతో సినిమా చేస్తానని కోలీవుడ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా 'పంజా' చిత్రాన్ని తెరకెక్కించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దర్శకుడు విష్ణువర్ధన్. ఆయన తాజా చిత్రం 'ప్రేమిస్తావా' ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అకీరాతో దర్శకుడు విష్ణు సినిమా తెరకెక్కించనున్నారని ఇటీవల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అకీరాతో 'పంజా' సీక్వెల్‌ని కానీ, వేరే సినిమాగానీ తీస్తున్నారా? అని మీడియా ప్రశ్నించింది. దానికి ఆయన స్పందిస్తూ, తానేదీ ముందుగా ప్రణాళిక చేయనని, దేనికైనా సమయం రావాలని, 'పంజా' కూడా ప్రణాళిక చేసి తీసింది కాదని పేర్కొన్నారు. 'పంజా' తర్వాత తెలుగులో మళ్లీ సినిమాలు చేయకపోవడంపై మాట్లాడుతూ.. తెలుగులో ప్రతిపాదనలు వచ్చిన సమయంలో వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉన్నానని, అందుకే ఇక్కడ సినిమాలు చేయలేకపోయానని వివరణ ఇచ్చారు. ఒకవేళ తాను మరో తెలుగు సినిమా చేయకపోతే తన తల్లి ఊరుకోరని అన్నారు.

# వరుణ్ తేజ్ 15..

## హారర్ వేట మొదలైంది!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన కెరీర్‌లో మళ్లీ బిగ్ హిట్ కొట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల వచ్చిన సినిమాలతో ఊహించిన స్థాయిలో సక్సెస్ రాకపోయినా, వరుణ్ ఎప్పటికప్పుడు తన సినిమాల విషయంలో కొత్తదనాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. తాజాగా ఓ భారీ హారర్ కామెడీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. మెర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఇటీవల అధికారికంగా ఈ సినిమా ప్రకటన రాగా, ఒక క్రియేటివ్ పోస్టర్‌తో సినిమాపై అంచనాలు పెంచేశారు మేకర్స్. హారర్ నేపథ్యంలో కామెడీతో కూడిన వినోదాన్ని అందించేందుకు ఈ ప్రాజెక్ట్‌ను భారీగా ప్లాన్ చేస్తున్నారు. ఇక తాజాగా టీమ్ పూర్తిగా వియత్నాంలో సెటిలైంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లను స్కాటింగ్ చేస్తూనే, కథా చర్చలను కూడా ముగిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే విడుదలైన చిత్ర యూనిట్ తాజా ఫోటోల్లో, వరుణ్ తేజ్ వియత్నాం బ్యాక్‌డ్రాప్‌లో స్టన్నింగ్ లుక్‌తో కనిపించారు. సహజంగా మెగా హీరోలకు అందం, స్టైల్ లో ఏ మాత్రం తగ్గదు. ఇప్పుడు వరుణ్ కూడా ఈ సినిమాకి తగ్గట్టు తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ ఈ సినిమాపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. ఇది వరుణ్ తేజ్‌కు చాలా కీలకమైన సినిమా. ఇటీవల కొన్ని ప్రయోగాత్మక చిత్రాలు చేసినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలు అందుకోవడం కుదరలేదు. అయితే, ఈ సారి భారీ బడ్జెట్‌తో, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రత్యేకించి హారర్ కామెడీ అంటే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాంటి జానర్‌లో మెగా హీరో చేయడం, దానికి తగిన స్కేల్‌లో సినిమా తెరకెక్కడం మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ఇక ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించిన తమన్, ఈ హారర్ కామెడీకి ఎనర్జీని తీసుకురావడానికి ప్రత్యేకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను అందించనున్నారని సమాచారం. ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. విజువల్‌గా హై స్టాండర్డ్స్ తో రూపొందబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించబోతుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. ఈ మూవీని ఒక పక్క కామెడీ, మరోపక్క అద్భుతమైన విజువల్స్‌తో రూపొందించేందుకు టీమ్ అన్ని చర్యలు తీసుకుంటోంది.

# గుజరాత్ సీఎంను కలిసిన మోహన్ బాబు, విష్ణు



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు, తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను కలిశారు. ఈ విషయాన్ని మోహన్ బాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సీఎంతో కలిసి దిగిన ఫొటోలను కూడా ఆయన పంచుకున్నారు. మంచు విష్ణు, శరత్ కుమార్, నటుడు ముఖేశ్ రిషిలతో కలిసి ఆయన ఈరోజు ఉదయం గుజరాత్ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ కళాకారుడు రమేశ్ గొరిజాల వేసిన పెయింటింగ్‌ను బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మోహన్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. ఫొటోలను పంచుకున్న ఆయన ఎంతో ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు. "మంచు విష్ణు, శరత్ కుమార్, ముఖేశ్ రిషి, వినయ్ మహేశ్వరితో పాటు గౌరవనీయులైన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మాకు ఆయనను కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా విష్ణు ఆయనకి ప్రఖ్యాత తెలుగు కళాకారుడు రమేశ్ గొరిజాల పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చారు. గుజరాత్ రాష్ట్రాన్ని మరింత పురోగతివైపు నడిపిస్తున్న డైనమిక్ లీడర్‌గా ఆయన ఈ విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నా" అని మోహన్ బాబు ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి







**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి, జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :- జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి అల్ఫోన్సా, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిధిలో డి అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిజిహెచ్ సూపర్డెంట్, వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని 1957 పాఠశాలలు, 49 కళాశాలలు, 196 ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని... గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 800 మెడికల్ దుకాణాలున్నాయని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మల్బరీ, బంతిపూల చెట్లు,మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేందుకు సంబంధిత వ్యవసాయం ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని శైవ క్షేత్రాలలో సాధువులు, స్వాములు మాదకద్రవ్యాలు వినియోగించే అవకాశం ఉందని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లిజిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 9.63 లక్షల హెక్టార్ల భూముల్లో 3.60 లక్షల హెక్టార్లలో దాదాపు 33% శాతం అటవీ భూములతో పాటు నాగర్ కర్నూల్, గద్వాల, ప్రకాశం, కడప, కర్నూల్, అనంతపురం జిల్లాల సరిహద్దుల్లో ఉన్నాయని ఆయా ప్రాంతాల నుండి మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు నిఘా ఉంచాలన్నారు. అలాగే జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ హాస్టళ్ల నిఘా పెట్టాలని సంబంధిత సంక్షేమ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపర్డెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాధ్, నాగజ్యోతి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

**స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, జనవరి 29, రిపబ్లిక్ న్యూస్** ఉపాధి అవకాశాలు కల్పించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం కింద బ్యాంకులకు సిఫారసు చేసిన అర్జీలను జాప్యం చేయకుండా నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పురోగతిలో ఉన్న భారీ, మధ్యతరహా పరిశ్రమల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**స్కిల్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలను సాధించండి:**జిల్లాలో స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్, జాబ్ మేళాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగిన జిల్లా స్కిల్ కమిటీ సభ్యులందరూ జిల్లాలో ఉన్న పారిశ్రామిక యూనిట్ లలో ఇచ్చిన శిక్షణల గురించి అడిగి తెలుసుకున్నారు. స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలపై దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఎఫ్ఎస్ బ్రాంచ్ మేనేజర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది

**ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించింది**

**రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





నంద్యాల, జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :- రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలంపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటును అందించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందంటే క్రీడల పట్ల ఎంత ప్రాధాన్యత నిస్తుందో అర్థం చేసుకోవాలని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా స్పోర్ట్స్ సంఘాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యా రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే అక్రెడిటేషన్ల జీవో!

**మంత్రి కొలుసు పార్థసారథి హామీ! మంత్రితో ఏపీయుడబ్ల్యూజే భేటీ!**





**అమరావతి ::ప్రతినిధి, జనవరి 29: (రిపబ్లిక్ న్యూస్)** అక్రెడిటేషన్ల జీవోపై కసరత్తు పూర్త య్యిందని , త్వరలోనే జీవో విడుదల చేసి సకాలంలోనే అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో తనను కలిసిన ఎ.పి.యు.డబ్ల్యు.జే. ప్రతినిధి బృందానికి మంత్రి ఆమేరకు హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన బృందంలో ఏ.పీ.యు.డబ్ల్యూ.జె. రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి .సుబ్బారావు , ఐజేయూ జాతీయకార్యదర్శి డి.సోమసుందర్ , యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.జయరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి. సురేష్ కుమార్ రెడ్డి ఉన్నారు. అక్రెడిటేషన్ల సంఖ్యను కుదించడం కోసం గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలను తొలగించి , అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు దక్కేటట్లు చూడాలని యూనియన్ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో అక్రెడిటేషన్ కమిటీలకు గతంలో ఉన్న విచక్షణాధికారాలను పునరుద్ధరించాలని, అక్రెడిటేషన్ల జీవో విడుదలలో జాప్యం లేకుండా చూడాలని , ఏపీయుడబ్ల్యూజే ప్రతినిధి బృందం కోరింది. మంత్రి కొలుసు పార్థసారథి యూనియన్ నాయకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. జీవో పై కసరత్తు పూర్తయ్యిందని, త్వరలోనే జీవో విడుదల అవుతుందని, అర్హులందరికీ అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.అనిత తో కూడా యూనియన్ నాయకులు భేటీ అయ్యారు.

# 30వ తేదీ లోపల TIS నమోదు చేసుకోవాలి



కర్నూలు ప్రతినిధి జనవరి 29 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పరిధిలో వున్నా పాఠశాలల్లో పనిచేయుచున్న, ప్రదానోపాద్యాయులు, పాఠశాల సంచాలకులు (తెలుగు, ఉర్దు, కన్నడ) మరియు సెకండరీ గ్రేడ్ టీచర్లు మరియు తత్సమాన హెరీదా గల ఉపాద్యాయులకు (తెలుగు, ఉర్దు, కన్నడ) తెలియజేయడమేమనగా, ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలో 19 మంది ఉపాద్యాయులు ఇంకా తమ వివరాలను TIS నందు నేటి వరకు నమోదు చేసుకోలేదు. అలాగే 99 మంది ఉపాద్యాయులు తమ యొక్క వివరాలను %ు×ూ% నందు అసంపూర్ణంగా నమోదు చేసుకొనియున్నారు. కావున ఉపాద్యాయులందరికీ తెలియజేయడమేమనగా, తమ వివరములను నమోదు చేయనివారు / నమోదు చేసి ఏవైనా సవరణలు చేయదలచినవారు తేది: 30.01.2025 లోపు నమోదు చేయవలెను. అనంతరం %ు×ూ% సర్వర్ నందు సవరణకు వెసులుబాటు వుండదు. ఉపాద్యాయులందరూ తమ వివరములను %ు×ూ% నందు పై తెలిపిన గడువులోపు నమోదు చేయవలెనని అలాగే మండల విద్యా శాఖాధికారులందరూ తమ పరిధిలో పనిచేయుచున్న ఉపాద్యాయులు %ు×ూ% నందు వివరాలు నమోదు చేసుకొనేలా తక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా జిల్లా విద్యా శాఖాధికారి, కర్నూలు వారు ఆదేశించడమైనది.

# సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యం

**రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ -బుడమేరు వరదల్లో సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత**





అమరావతి ,ప్రతినిధి జనవరి 29( రిపబ్లిక్ న్యూస్) సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలకు సేవలు అందించడంలో యువత స్ఫూర్తిదాయకంగా నిలవాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. తేడాది చోటు చేసుకున్న బుడమేరు వరద బీభత్సంతో అతలాకుతలమైన విజయవాడలో ప్రజలకు రాత్రింబవళ్లు సేవాస్ఫూర్తితో సేవలు అందించిన 427 మంది యువతకు మంత్రి ఫరూక్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బుధవారం సచివాలయంలోని న్యాయ మైనార్టీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. బుడమేరు ముంపు ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సత్వరమే అండగా నిలిచేందుకు తాను ఇచ్చిన పిలుపుతో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లి ఆధ్వర్యంలో సమితి బృంద సభ్యులు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమని మంత్రి అన్నారు. యువత సేవలను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేసి భవిష్యత్తులో కూడా సమాజాభివృద్ధిలో, ప్రజా సంక్షేమం కోసం యువత తన వంతు కృషి చేయాలని మంత్రి సూచించారు. బుడవేరు వరద ముంపు ప్రాంతాలలో సేవలందించిన 427 మంది స్కౌట్,జమీయాత్ యూత్ సభ్యులను అభినందించారు.

## మైనారిటీ సంక్షేమ అంశాలపై చర్చ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మైనార్టీ సంక్షేమ కార్యక్ర మాలపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్షించారు. బుధవారం మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కే .హర్షవర్ధన్, మైనారిటీ సంక్షేమ శాఖ కమీషనర్ సిహెచ్ . శ్రీధర్ లతో తో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా నిధుల మంజూరు, చేపట్టబోయే కార్యక్రమాలకు ప్రతిపాదనలు తదితర అంశాలపై చర్చించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com